ఈనాడు కథనానికి స్పందన

# రహదారి మెరుగుపడింది

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే : పాలకొండ పట్టణంలోని ముఖ్యరహదారి ఎట్టకేలకు మెరుగుపడింది. ప్రభుత్వ డిగ్రీకళాశాల, డీఎస్పీ, వ్యవసాయశాఖ, ఉప ఖజానా, బార్ అసోసియేషన్ కార్యాలయాలతోపాటు ఉపకారాగారం ఉన్న రహదారి చిన్నపాటి వర్షం కురిసినా బురదమయంగా మారేది. దీంతో రోజులతరబడి రాకపోకలకు సాగేందుకు పాదచారులు ఇబ్బందులు పడేవారు. ద్విచక్రవాహనాలు వెళ్లలేని పరిస్థితి. ఇటువంటి ముఖ్య రహదారి దుస్థితిని గత నెల 23న 'ఈనాడుమినీ'లో 'ఇలా అయితే ఎలా వెళ్లాలి' శీర్షికన కథనం ప్రచురించింది. స్పందించిన నగర పంచాయతీ సిబ్బంది పొక్లెయినర్‌తో రహదారిని మెరుగుపర్చారు. దీంతో ముఖ్యరహదారి మెరుగుపడింది.



గతంలో ముఖ్యరహదారి సాగసిలా.



మెరుగుపడిన వైనం